# సినిమా



## ఫ్యాన్స్‌కు పూనకాలే..!

నటసింహం నందమూరి బాలకృష్ణ నటిస్తున్న లేటెస్ట్ సెన్సేషనల్ మూవీ అఖండ 2. బోయపాటి శ్రీను దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతుంది. గతంలో ఈ ఇద్దరి కాంబినేషన్ లో వచ్చిన అఖండ సినిమా ఎంత పెద్ద విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ మూవీపై ఇప్పటికే భారీ హైప్ నెలకొంది. కొన్ని నెలలుగా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా అప్డేట్స్ కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూశారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్, సాంగ్స్, టీజర్ సినిమా పై భారీ అంచనాలను క్రియేట్ చేశాయి. తాజాగా ఈ సినిమా నుంచి ట్రైలర్ ను విడుదల చేశారు. ఈ ట్రైలర్ సినిమా పై అంచనాలు క్రియేట్ చేసింది.ఇందులో బాలయ్య లుక్స్.. విజువల్స్ ఊరమాస్. ఒక్కో షాట్ గూస్ బంప్స్. నందమూరి బాలకృష్ణ, డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబో అంటే ఈమాత్రం ఉండాల్సిందే అన్నట్లుగా కనిపించింది. ఇందులో మరోసారి బాలయ్య నట విశ్వరూపం చూపించేశారు. అలాగే డైలాగ్స్ మాములుగా లేవు.. థియేటర్స్ లో ఈ డైలాగ్స్ కు ఫ్యాన్స్ కు పూనకాలు రావడం ఖాయం.అఖండ 2లో హీరోయిన్ గా సంయుక్త మీనన్ హీరోయిన్ గా నటిస్తుంది. ఇప్పటికే విడుదలైన జాజికాయ సాంగ్ లో సంయుక్త తన అందాలతో ఆకట్టుకుంది. ఇక ఈ సినిమాలో బాలయ్య డ్యూయల్ రోల్ లో కనిపించనున్నాడు. అలాగే హీరో ఆది పినిశెట్టి సైతం పవర్ ఫుల్ పాత్రలో నటించనున్నాడు. ఇక అఖండ 2 సినిమాను పాన్ ఇండియా వైడ్ గా విడుదల చేస్తున్నారు. తమన్ బ్యాగ్రౌండ్ మ్యూజిక్ మరోసారి థియేటర్స్ లో బ్లాస్ట్ అవ్వడం ఖాయంగా కనిపిస్తుంది. మీరు కూడా ఈ పవర్ ఫుల్ ట్రైలర్ పై ఓ లుక్కేయండి.





## తెలిస్తే వెంటనే మొదలుపెట్టేస్తారు..!

చలికాలం మొదలైందంటే మార్కెట్ నిండా రకరకాల పండ్లు, కూరగాయలు విస్తృతంగా కనిపిస్తాయి. సీజనల్ వ్యాధుల బారినపడకుండా ఉండేందుకు ప్రజలు అన్ని రకాల పండ్లు, కూరగాయలు, డ్రైఫ్రూట్స్‌ని మన ఆహారంలో చేర్చుకోవడానికి ఇది మంచి సమయం. ఆయుర్వేదం ప్రకారం ఈ సీజన్‌లో జఠరాగ్ని చాలా బలంగా ఉంటుంది. దీని వలన బరువైన ఆహారాలు కూడా సులభంగా జీర్ణమవుతాయి. అందువల్ల శీతాకాలంలో శరీరాన్ని వెచ్చగా, శక్తివంతంగా ఉంచడానికి సహాయపడే డ్రైఫ్రూట్స్‌ని ఎక్కువగా తినాలని నిపుణులు చెబుతున్నారు. ఈ సూపర్‌ఫుడ్‌లలో ఒకటి ఖర్జూరం. శీతాకాలంలో ఎండు ఖర్జూరం, పాలు కలిపి రాత్రి తీసుకుంటే లెక్కలేనన్నీ లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ చూద్దాం%ఔ%చిన్నగా కనిపించే ఖర్జూరం రుచిలో చాలా తియ్యగా ఉంటుంది. శక్తి, పోషకాలు, ఔషధ గుణాలకు నిలయం. ఆయుర్వేదంలో ఖర్జూరాలు ఒక టానిక్‌గా పరిగణిస్తారు. ఎందుకంటే అవి శీతాకాలంలో శరీరాన్ని వెచ్చగా ఉంచడానికి, శక్తిని అందించడానికి, బలహీనతను దూరం చేయడానికి సహాయపడతాయి. శీతాకాలంలో ఖర్జూరం తినడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

ఖర్జూరం తినడం గుండెకు మేలు చేస్తుంది. ఖర్జూరంలో పొటాషియం, ఇనుము పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతాయి. అవి గుండె సరిగ్గా పనిచేయడానికి సహాయపడటం వలన అధిక రక్తపోటును కూడా నివారిస్తాయి. చిన్న ఖర్జూరం మెదడుకు కూడా మేలు చేస్తుంది. వీటిని తినడం వల్ల నరాలు బలపడతాయి. వాటిలో ఉండే మెగ్నీషియం, భాస్వరం మెదడు ఒత్తిడిని తగ్గిస్తాయి.ప్రతిరోజూ ఖర్జూరాన్ని తినవచ్చు. ఇది బలహీనత, అలసటను ఎదుర్కోవడానికి సహాయపడుతుంది. ఖర్జూరాలలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకలు, దంతాలను బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. వృద్ధులకు, ఖర్జూరాన్ని తినడం అమృతం లాంటిది. కావాలనుకుంటే, ఖర్జూరాన్ని రుబ్బి పాలలో మరిగించి వృద్ధులకు కూడా ఇవ్వవచ్చు. ఇది ఆర్థరైటిస్ నొప్పి నుండి కూడా ఉపశమనం కలిగిస్తుంది. ఇది చర్, జుట్టుకు, రక్త శుద్ధికి, పాలిచ్చే మహిళలకు కూడా ప్రయోజనకరంగా ఉంటుంది.

ఎలా తినాలి :

దీనికోసం 2 నుంచి 3 ఎండు ఖర్జూరాలు, ఒక గ్లాసు పాలు ఉంటే సరిపోతుంది. ఇప్పుడు, ఒక పాత్రలో పాలు మరిగించుకోవాలి. ఈ పాలలో ఖర్జూరాలు కూడా వేసి మరిగించాలి. పాలు కొద్దిగా చిక్కగా, ఖర్జూరాలు మెత్తబడిన తర్వాత తాగేయొచ్చు. రాత్రిపూట ఈ పాలు తాగడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. మీరు ఖర్జూరాలతో పాటు పాలలో మఖానా కూడా వేసుకోవచ్చు.



## మీకూ శీతాకాలంలో జుట్టు రాలుతుందా?

నేటి కాలంలో జుట్టు రాలడం సాధారణ సమస్యగా మారింది. కాలుష్యం, రసాయనాలతో కూడి జుట్టు ఉత్పత్తుల అధిక వినియోగం, ఒత్తిడి, ఆహారం, జీవనశైలి వంటివి ఇందుకు ప్రధాన కారణాలు. ఇటువంటి పరిస్థితిలో జుట్టు సంరక్షణపై మీరు కొంచెం శ్రద్ధ తీసుకోవాలి. అయితే చాలా మంది ఈ సమస్య నుంచి బయటపడటానికి ఖరీదైన చికిత్సలను ఆశ్రయిస్తుంటారు. బదులుగా ఆరోగ్యకరమైన జుట్టు కోసం ఈ కింది కొన్ని జుట్టు సంరక్షణ చిట్కాలను పాటిస్తే సమస్య చిటికెలో మాయం అవుతుంది. ఫలితంగా 90% జుట్టు రాలడం సమస్య పరిష్కరించబడుతుంది. కాబట్టి జుట్టు రాలడం సమస్యకు వీడ్కోలు చెప్పడానికి ఏమేం చేయాలో ఇక్కడ తెలుసుకుందాం..జుట్టు రాలడం తగ్గాలంటే ఏం చేయాలి?

ఆయిల్ మసాజ్

చాలా మంది జుట్టుకు నూనె రాసుకోరు. ఇది మీరు చేస్తున్న పెద్ద తప్పు. మొక్కలకు నీళ్ళు పోసినట్లే జుట్టుకు కూడా నూనె రాసి మసాజ్ చేయాలి. ఇది మీ జుట్టును ఆరోగ్యంగా ఉంచుకోవడానికి సహాయపడుతుంది. మీరు వారానికి కనీసం మూడు రోజులు జుట్టుకు నూనె రాసి మసాజ్ చేయాలి. ఇది జుట్టు ఒత్తుగా పెరగడానికి, జుట్టు రాలడాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది.

రెండు నుంచి మూడు రోజులకోసారి తల స్నానం

కొంతమంది జుట్టు ఆరోగ్యంగా ఉండటానికి ప్రతిరోజూ తల స్నానం చేస్తారు. బదులుగా వారానికి 2 లేదా 3 సార్లు తల స్నానం చేస్తే సరిపోతుంది. తల స్నానం చేయడానికి కనీసం అరగంట ముందు మీ జుట్టుకు నూనె రాసుకోవాలి. ఇది తల చర్మం ఎండిపోకుండా నిరోధించడంలో సహాయపడుతుంది. తల చర్మం పొడిగా ఉంటే మీ జుట్టు బలహీనంగా మారుతుంది. త్వరగా రాలిపోతుంది. కాబట్టి మీ జుట్టుకు పోషణ అందివ్వండి. నూనె రాసిన ఓ గంట తర్వాత స్నానం చేస్తే సరిపోతుంది. స్నానానికి గోరువెచ్చని నీటిని వాడాలి. అధిక వేడి లేదా చల్లటి నీటిని వాడకపోవడమే మంచిది. అలాగే తల స్నానానికి తేలికపాటి సల్ఫేట్ లేని షాంపూలను ఉపయోగించాలి.

సరైన పోషకాహారం తీసుకోవాలి

జుట్టు ఆరోగ్యానికి బయటి నుంచి మీ జుట్టుకు పోషణ ఎంత ముఖ్యమో, లోపలి నుంచి కూడా పోషణ ఇవ్వడం అంతే ముఖ్యం. దీని కోసం మీరు గుడ్లు, వాల్‌నట్‌లు, బాదం, జీడిపప్పు, పాలకూర, క్యారెట్లు, చేపలు వంటి పోషకమైన ఆహారాన్ని తీసుకోవాలి. ఇవన్నీ మీ జుట్టును లోపలి నుంచి బలోపేతం

## రంగంలోకి ఓటమెరుగని ప్లేయర్..

భారత్‌తో జరగనున్న వన్డే, టీ20 సిరీస్‌ల కోసం దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డు తమ జట్లను శుక్రవారం ప్రకటించింది. ఈ పర్యటనలో భాగంగా మూడు వన్డేలు, ఐదు టీ20 మ్యాచ్‌లు జరగనున్నాయి. రాబోయే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌కు టెంబా బావుమాకెప్టెన్‌గా వ్యవహరించనుండగా, డిసెంబర్ 9 నుంచి ప్రారంభమయ్యే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు ఎయిడెన్ మార్క్రమ్ నాయకత్వం వహించనున్నాడు. రబాడా దూరం..

దక్షిణాఫ్రికా స్టార్ పేసర్ కగిసో రబాడా పక్కటెముకల గాయం కారణంగా ఈ సిరీస్‌లకు దూరమయ్యాడు. టెస్ట్ సిరీస్ సమయంలో తగిలిన గాయం నుంచి కోలుకునేందుకు అతను స్వదేశానికి తిరిగి వెళ్లనున్నాడు.

ఇటీవల వన్డే రిటైర్మెంట్ వెనక్కి తీసుకున్న సీనియర్ వికెట్ కీపర్ క్వింటన్ డికాక్ రెండు జట్లలోనూ చోటు దక్కించుకున్నాడు. పాకిస్థాన్‌తో జరిగిన సిరీస్‌లో అతను అద్భుతంగా రాణించి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా నిలిచాడు. గత ఏడాది టీ20 ప్రపంచకప్ ఫైనల్ తర్వాత అంతర్జాతీయ మ్యాచ్ ఆడని పేసర్ అన్రిచ్ నార్జే (%ూఅతీఱఎష్ట్ర చీశీతీయవ%), టీ20 జట్టులోకి తిరిగి వచ్చాడు. సీనియర్ స్పిన్నర్ కేశవ్ మహారాజ్ కూడా వైట్-బాల్ జట్లలోకి తిరిగి వచ్చాడు.

షెడ్యూల్:

వన్డే సిరీస్: నవంబర్ 30 నుంచి డిసెంబర్ 6 వరకు.

టీ20 సిరీస్: డిసెంబర్ 9 నుంచి ప్రారంభం.

దక్షిణాఫ్రికా వన్డే జట్టు: టెంబా బావుమా (కెప్టెన్), ఒట్నీల్ బాట్మాన్, మాథ్యూ బ్రీట్జ్‌కే, డెవాల్డ్ బ్రెవిస్, నాండ్రే బర్గర్, క్వింటన్ డికాక్, టోనీ డి జోర్జి, రూబిన్ హెర్మన్, మార్కో జాన్సెన్, కేశవ్ మహారాజ్, ఎయిడెన్ మార్క్రమ్, లుంగి ఎంగిడి, ర్యాన్ రికెల్టన్, ప్రేనెలన్ సుబ్రయన్.

దక్షిణాఫ్రికా టీ20 జట్టు: ఎయిడెన్ మార్క్రమ్ (కెప్టెన్), ఒట్నీల్ బాట్మాన్, కార్బిన్ బాష్, డెవాల్డ్ బ్రెవిస్, క్వింటన్ డికాక్, టోనీ డి జోర్జి, డోనోవన్ ఫెర్రేరా, రీజా హెండ్రిక్స్, మార్కో జాన్సెన్, జార్జ్ లిండే, కేశవ్ మహారాజ్, క్వేనా మఫాకా, డేవిడ్ మిల్లర్, లుంగి ఎంగిడి, అన్రిచ్ నార్జే, ట్రిస్టన్ స్టబ్స్.



## ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ 2025: భారత్ సెమీఫైనల్‌లో పరాజయం – టోర్నమెంట్ ముగింపు

మహిళల ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ 2025లో భారత్ జట్టు టోర్నమెంట్ నుంచి అవుట్ అయింది. శుక్రవారం బంగ్లాదేశ్ ఎ జట్టుతో జరిగిన ఉత్కంఠభరిత సెమీఫైనల్‌లో టీమిండియా సూపర్ ఓవర్‌లో ఓడిపోయింది.మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ జట్టు 194 పరుగులు చేసింది. గెలుపు కోసం బరిలోకి దిగిన టీమిండియా కూడా 20 ఓవర్లలో అదే స్కోరు సాధించింది. కాబట్టి మ్యాచ్ టై అయ్యింది. అయితే సూపర్ ఓవర్‌లో భారత్ ఒక్క పరుగు కూడా సాధించలేకపోయింది. బంగ్లాదేశ్ జట్టు ఫస్ట్ బౌలర్ వైడ్ ద్వారా ఒక్క పరుగు సాధించి ఫైనల్‌కు చేరింది.దోహా వెస్ట్ ఎండ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో హబీబుర్ రెహమాన్ 46 బంతుల్లో 65 పరుగులు చేసి బంగ్లాదేశ్ జట్టుకు అద్భుతమైన ఆరంభం ఇచ్చాడు. జీషాన్ ఆలం 14 బంతుల్లో 26 పరుగులు చేసి జట్టుకు మద్దతు అందించాడు. 16.2 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి బంగ్లాదేశ్ స్కోరు 130 వరకు మాత్రమే చేరింది. ఆ తర్వాత ఎస్.ఎం. మెహ్రూబ్ హసన్ 18 బంతుల్లో 48 పరుగులు చేసి స్కోరు 194కి పెంచాడు. టీమిండియా తరపున గుర్జపానీత్ సింగ్ రెండు వికెట్లు తీసుకున్నాడు, స్పిన్నర్ సుయాష్ శర్మ ఒక వికెట్ తీశాడు.భారత జట్టు వైభవ్ సూర్యవంశీ, ప్రియాంష్ ఆర్యలు అద్భుతమైన ఆరంభం ఇచ్చారు. వైభవ్ మొదటి ఓవర్లో 19 పరుగులు చేసి జట్టుకు బలమైన ప్రారంభం ఇచ్చాడు. ప్రియాంష్ 44 పరుగులు చేసి జట్టును 98 పరుగులకు చేరవేసాడు. కెప్టెన్ జితేష్ శర్మ, నెహాల్ వధేరా జంటగా స్కోరు 150కి పెంచారు. చివరి ఓవర్‌లో గెలుపు కోసం 16 పరుగులు కావాల్సి వచ్చింది. అశుతోష్ శర్మ ఒక సిక్స్, ఒక ఫోర్ కొట్టి జట్టుకు 4 పరుగులు చేర్చాడు, కానీ తర్వాత బౌల్డ్ అయ్యాడు.మ్యాచ్ చివరి బంతికి భారత్ జట్టు రెండు పరుగులు కావాల్సి ఉంది. హర్ష్ దుబే ఫీల్డర్ వైపు షాట్ ఆడినా రెండు పరుగులు మాత్రమే వచ్చాయి. రనౌట్ ప్రయత్నం తప్పిపోయింది, భారత్ మూడో పరుగు పూర్తి చేసి మ్యాచ్‌ను టై చేయించింది.తర్వాత జరిగిన సూపర్ ఓవర్‌లో భారత్ జట్టు మొదట బ్యాటింగ్ చేసింది. జితేష్ శర్మ మొదటి బంతికే బౌల్డ్ అయ్యాడు, అశుతోష్ రెండో బంతికే క్యాచ్ ఇచ్చాడు. భారత్ ఒక్క పరుగు కూడా సాధించలేకపోయింది. బంగ్లాదేశ్ జట్టు ఒకే ఒక్క పరుగు అవసరమని, అది ఫస్ట్ బౌల్ వైడ్ ద్వారా సాధించి ఫైనల్‌లోకి చేరింది.



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H No: 21-119, West Ibrahimpatnam, Krishna, Andhra Pradesh - 521456. . Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2844. Ph:9849707349 email:kvp6858@gmail.com